


www.manavaarthamirror.com

మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సంపుటి 02 — సంచిక 105 — రంగారెడ్డి — శుక్రవారం 11 సెప్టెంబర్ 2026 — ఎడిటర్ :శ్రీధర్‌యాదవ్ — పేజీలు :8 — వేల:4/రూ

# గవర్నర్‌కు దాడిపై ఆధారాలు చూపాం

● పోలీసుల దాడిపై గవర్నరుకు బీఆర్ఎస్ ఫిర్యాదు ● కాంగ్రెస్ సర్కార్‌పై, హామీలపై ఫిర్యాదుల వెల్లువ ● 1000 రోజులు గడిచినా హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ● రైతు బంధు, నిరుద్యోగ సమస్యలపై వైఫల్యం ● మా ఎమ్మెల్యేలపై పోలీసులు దాడులు చేశారు: కేటీఆర్



లోక్‌భవన్‌లో గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లాను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు అంశాలపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల గురించి కూడా గవర్నర్‌కు వివరంగా తెలిపామని కేటీఆర్ తెలిపారు. వంద రోజుల్లోనే అన్ని హామీలు అమలు చేస్తామని అరచేతిలో స్వర్గం చూపారని, కానీ ప్రభుత్వంలోకి వచ్చి వెయ్యి రోజులైనా హామీలు అమలు చేయలేదని కేటీఆర్ ఆరోపించారు. రైతుబంధు కింద గతంలో



# సొంత నేతలే మహిళా ఎమ్మెల్యేలను తోసేశారు

**- రాష్ట్ర మంత్రి సీతక్క సంచలన ఆరోపణలు**

అసెంబ్లీ గేటు వద్ద ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల్లో బుధవారం మరో కీలక మలుపు చోటుచేసుకుంది. సొంత పార్టీకి చెందిన కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ తోటి మహిళా సభ్యుల పట్ల అమర్యాదగా ప్రవర్తించారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సంచలన ఆరోపణలు

## శాసనసభ నుంచి బీఆర్ఎస్
# ఎమ్మెల్యేల సస్పెన్షన్

● కేటీఆర్, హరీశ్‌రావుతో సహా 22 మందిపై వేటు
● సభ్యుల సస్పెన్షన్‌కు మంత్రి శ్రీధర్‌బాబు సిఫారసు
● సస్పన్షన్ వేటుకు స్పీకర్ ప్రసాద్ కుమార్ ఆమోదం
● సెషన్ మొత్తం సస్పెండ్ చేసిన శాసనసభ స్పీకర్



బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై శాసనసభలో సస్పెన్షన్ వేటు పడింది. దీంతో ఈ సమావేశాలకు మొత్తంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దూరంగా ఉండనున్నారు. శాసనసభ సజావుగా కొనసాగకుండా అడ్డుకుంటున్న బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్‌కు శ్రీధర్‌బాబు సిఫారసు చేయగా, స్పీకర్ అనుమతిస్తూ వేటు వేశారు. శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్,




2లో

# 10వేల కోట్లతో రైల్వే కారిడార్లు

- దేశవ్యాప్తంగా రైల్వే మల్టీ ట్రాకింగ్
- ఘట్‌కేసర్-కాజీపేట మధ్య నాలుగో లైన్
- నాలుగు పరిధిలో 5 మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులు
- దక్షిణాదిలో 5, ఉత్తరాదిలో 3 ప్రాజెక్టులు
- 7 రైల్వే కారిడార్లలో 4 లేన్ల ట్రాక్ నిర్మాణం
- తెలుగు రాష్ట్రాలకు భారీ ప్రయోజనం
- 4,790 గ్రామాలకు రవాణా సదుపాయాలు
- పెరిగనున్న రైళ్ల రాకపోకల సామర్థ్యం
- రైల్వేపై కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

## ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో
# కుట్ర..

బీఆర్ఎస్ సభ్యులను ఉసిగొలిపారు
స్పీకర్‌కు కేసీఆర్ క్షమాపణ చెప్పలేదు
ఘటనలపై సమగ్ర విచారణ జరిపిస్తాం
అందరినీ శిక్షించేలా పూర్తిస్థాయి విచారణ
కేసీఆర్‌పై అసెంబ్లీలో రేవంత్ ఆరోపణలు

: అసెంబ్లీ స్పీకర్‌ను దూషించిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. స్పీకర్‌పై మాటల దాడికి పాల్పడటం పార్లమెంట్, మిగతా2లో...





# బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరు

● ఇక ఫుల్ ఫోకస్ తెలంగాణపైనే..
● తెలంగాణలో అధికారంలోకి వస్తాం
● కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, ఈ విజయాన్ని ఏ శక్తీ ఆపలేదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే బీజేపీ అధిష్ఠానం దృష్టి పూర్తిగా తెలంగాణపైనే ఉంటుందని, రాష్ట్రాన్ని దక్కించుకోవడమే తదుపరి లక్ష్యమని వెల్లడించారు. భద్రాచలంలో నిర్వహించిన బీజేపీ కార్యకర్తలు, నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మిగతా2లో...

# ఏపీలో స్థానిక ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఖరారుకు షెడ్యూల్ విడుదల




## స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా..
# నోటీసు ఎలా ఇస్తారు?



2లో

## యాప్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ
# రద్దు చేయం

● ఎరువుల పంపిణీలో పారదర్శకత కోసమే యాప్ ● రైతాంగ విస్తృత ప్రయోజనాలకై కొనసాగింపు ● సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తున్నాం.. ● శాసనమండలిలో మంత్రి తుమ్మల సమాధానం



2లో

## తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు హాజరు కానున్న
# ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి

ప్రత్యేక ఆహ్వానం పలికిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
సానుకూలంగా స్పందించిన ఫ్రాన్సిస్కో పి. టియు లారెల్
తెలంగాణ బియ్యం ఎగుమతుల విస్తరణకు సానుకూల స్పందన
మాంస ఉత్పత్తులు, నాణ్యమైన విత్తనాల కొనుగోలుపైనా ఆసక్తి
అంతర్జాతీయ విపణిలో తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులకు విస్తృత అవకాశాలు

ప్రపంచ పెట్టుబడులు, వ్యవసాయ వాణిజ్యం, పారిశ్రామిక అవకాశాలకు ప్రధాన గమ్యస్థానంగా నిలిపే లక్ష్యంతో 2026 డిసెంబర్‌లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న ప్రతిష్ఠాత్మక లి"తెలంగాణ రైజింగ్ సమ్మిట్"లికు హాజరుకావాల్సిందిగా ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి ఫ్రాన్సిస్కో పి. టియు లారెల్ జూనియర్‌ను రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆహ్వానించారు. న్యూఢిల్లీలో ఫిలిప్పీన్స్ మిగతా2లో...



# ఆర్ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధ గుర్తింపు కల్పించాలి

## - ప్రభుత్వానికి విజ్ఞప్తి.



**శేరిలింగంపల్లి వార్త మిర్రర్** :గ్రామీణ, పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వం చట్టబద్ధ గుర్తింపు కల్పించాలని టీఆర్పీఎస్ ఆర్ఎంపీ పీఎంపీ సీపీ ఈపీ సంఘం ప్రతినిధులు కోరారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వత్ నగర్ కమ్యూనిటీ హాల్ లో బుధవారం నిర్వహించిన అత్యవసర సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు వెంకటరెడ్డి, జీహెచ్ఎంసీ అధ్యక్షులు ఎండీ జఫ్ఫార్, మహిళా అధ్యక్షురాలు సునీత, కార్యదర్శి జయశ్రీ, బుచ్చిబాబు, డా.నందిని, డా ఖాన్ సాబ్,డా. చారీ, డా. శివరాజ్, డా అనిల్, డా. రాజు, డా. శ్రీనివాస్, డా పుందరికం, డా. అఖిల్ సాబ్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ, జీవో 1273, జీ. ఓ.,428 జీ ఓ , 429 జీ.ఓ ప్రకారం ప్రభుత్వానికి రుసుము చెల్లించి శిక్షణ పొందిన వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు."ఇటీవల ఫేక్ డాక్టర్లపై చర్యలు తీసుకుంటామని పోలీసులు, వైద్యాధికారులు ప్రకటించడంతో పలువురు ఆర్ఎంపీ, పీఎంపీలలో ఆందోళన నెలకొందని, వారికి మనోధైర్యం కల్పించేందుకే ఈ సమావేశం నిర్వహించామని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2008 యాక్ట్ ప్రకారం తెలంగాణ కూ చెందిన 18 వేయిల మంది ఆర్ఎంపీ, పీ ఎం పీ పట్టణ మరియు గ్రామీణ వైద్యులు గా ప్రథమ చికిత్స చేసే సేవకులుగా గుర్తింపు ఆనాడు వచ్చింది.దాని ప్రకారం పారామెడికల్ పై సుమారుగా 40 వేయిల మంది ఆర్ఎంపీ,పీఎంపీ పట్టణ గ్రామీణ వైద్యులు గవర్నమెంట్ కూ 200 రూ, కట్టి వెయ్యి గంటలు సంవత్సరం పాటు శిక్షణ పొందినారు! ఇంకా కొందరు వెయిటింగ్ లిస్టులో ఉన్నారు! ప్రభుత్వము తక్షణమే ట్రైనింగ్ అయిన వారికి పరీక్ష పెట్టి సర్టిఫికేటు గుర్తింపు కార్డులు అందించాలని, మిగిలిన వారికి ట్రైనింగ్ ఇచ్చి పరీక్ష పెట్టి సర్టిఫికెట్ జారీ చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఐదు సంఘాలు ఏకతాటిపై కొచ్చి ఫెడరేషన్ గా ఏర్పాటయి,గ్రామీణ వైద్యుల పైన చేసే దాడులు, తనిఖీలు, కేసులు, అపి,పేరు మోసిన ఎం బీ బీ ఎస్ , పోలి క్లినిక్లు, హాస్పిటల్స్, దవాఖానాలను, అడిషనల్ క్వాలిఫికేషన్ పెట్టుకొని నడుపుతున్న వారిపైన ఇప్పటికీ ఒక కేసు కూడా బుక్కు కాలేదు, వారిపై ఎన్ఎంసి ఆడ ప్రకారం తని ఖీలు చేసుకోవచ్చు, కానీ పేదలకూ అతి తక్కువ ధరలతోటి నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్న ప్రజాసేవకులను కాదు అని డా ఎస్ వి ఆర్ అన్నారు. పట్టణ గ్రామీ ణ వైద్యులను భయభ్రాంతులకు గురిచేసి, హింసించవద్దని, పోలీస్ కేసులతోటి ఇబ్బందులు పెట్టొద్దని ప్రభుత్వాన్ని కోరారు. ఈ వైద్య వ్యవస్థ అప్పుడప్పుడు వచ్చింది కాదు తరతరాల నుంచి అనుభవ వైద్యులచే, ఎంతో గొప్పగా ఆనాటి నలభై ఏళ్ల నుంచి వస్తున్న వ్యవస్థ, మేము కోరేది ఏమనగా వైద్యంపై అవగాహనపరిచి, ఒక పరిధిని గీసి ఆ పరిధిలో వైద్యం చేయమని చెప్తే, చేయడానికి రాష్ట్రంలో ఉన్న అందరు ఆర్ఎంపీలు ముక్తకంఠంతోటి ఏకమై ఆ పరిధిలోనే పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.దయచేసి ప్రభుత్వం వైద్యశాఖ, తక్షణమే దీన్ని పరిగణలోకి తీసుకొని ఈ వృత్తిమీద ఆధారపడి ఉన్న ప్రజా వైద్య సేవకులకూ న్యాయం చేయాలని,గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జీవో ద్వారా గుర్తింపు కల్పించినట్లే, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా తమ సమస్యను సానుకూలంగా పరిశీలించి న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టణ గ్రామీణ వైద్యులను పల్స్ పోలియో, ఎయిడ్స్ అవగాహన, కుటుంబ నియంత్రణ, బోదకాలు వ్యాధులపై, మరి ఇతర ప్రభుత్వ ఆరోగ్య సంక్షేమ పథకాలలో ప్రజా ఆరోగ్యమే సేవగా భావించే పేద వైద్య సేవకులు గా ఉపయోగించుకొని, మాకు జీవనోపాధి, ప్రభుత్వానికి మంచి పేరు, ప్రజలకు సేవాభావంతో పనిచేసే విధంగా ఉపయోగించుకుంటే మరింత మంచిగు ంటుంది అని సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. రాబోయే మరికొన్ని రోజుల్లో యాక్షన్ కమిటీ ఒకటి ఏర్పాటు చేసుకొని, పేదలకు, రోగులకు, బస్తీ దావకానాలు, పట్నం దావకానాలు, పల్లె దావకానాలు, పీ హెచ్ సీ సెంటర్లు, సబ్ సెంటర్స్ ఏ విధంగా అక్కడ డాక్టర్స్ సిబ్బంది పని విధానాన్ని ఎలా పని చేస్తుందో, ప్రజలకు సహాయపడుతుందో ఒక నివేదిక కూడా తయారు చేసి ప్రభుత్వానికి అందజేయడానికి యాక్షన్ కమిటీ సంఘ సేవకులుగా పనిచేస్తామని కొందరు ముందుకు వచ్చారని ఆయన అన్నారు.

# పెరుగుతున్న రక్తనాళాల వ్యాధులు

## -- అత్యాధునిక ఎండోవాస్కులర్ విధానాలతో సురక్షిత చికిత్స,-

**వార్త మిర్రర్, జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 10**మారుతున్న జీవన శైలి తో జనాలలో రక్తనాళాల వ్యాధులు పెరుగుతున్నాయాని దానికి అత్యాధునిక 'ఎండోవాస్కులర్' విధానాలతో సురక్షిత చికిత్స ఒకటే పరిష్కారం అని వాస్కులర్ సర్జన్ నిపుణులు డాక్టర్ వినయ్ కుమార్, సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ వారు బుధవారం పట్టణం లోని ప్రైవేట్ హాల్ లో పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడ ుతూ...నేటి మారుతున్న జీవనశైలి, శారీరక శ్రమ లేకపోవడం, మధుమేహం (డయాబెటిస్), అధిక రక్తపోటు (బీపీ), ధూమపానం వంటి కారణాల వల్ల రక్తనాళాలకు సంబంధించిన (వాస్కులర్) వ్యాధుల బారిన పడే వారి సంఖ్య వేగంగా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.యశోద హాస్పిటల్ లో వాస ్కులర్ సర్జరీ అందుబాటులోకి వచ్చిన నూతన చికిత్సలపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ముఖ్యమైన వాస్కులర్ సమస్యలు - లక్షణాలు వెరికోస్ వీన్స్ కాళ్లలోని సిరలు ఉబ్బిపోవడం, రంగు మారడం, విపరీతమైన నొప్పి, మడమల దగ్గర నయం కాని పుండ్లు పడటం దీని ముఖ్య లక్షణాలు అని పేరుకొన్నారు .పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్ కాళ్లకు రక్తాన్ని తీసుకెళ్లే




ధమనుల్లో బ్లాక్స్ (అడ్డంకులు) ఏర్పడటం వల్ల నడిచేటప్పుడు కాళ్లు లాగడం, నొప్పి రావడం జరుగుతుంది అన్నారు.సకాలంలో చికిత్స తీసుకోకపోతే కాళ్లు తీసేయాల్సిన పరిస్థితి (గ్యాంగ్రీన్) రావచ్చు అన్నారు.డయాబెటిక్ ఫుట్ షుగర్ వ్యాధి ఉన్నవారిలో రక్తప్రసరణ తగ్గడం వల్ల కాళ్లకు చిన్న గాయాలైనా అవి పెద్ద పుండ్లుగా మారి ఇన్ఫెక్షన్ దారితీస్తాయి అని తెలిపారు.ఈ కార్యక్రమం లో యశోద హాస్పిటల్, సికింద్రాబాద్ పి ఆర్ ఓ అంకం మల్లేష్ పాల్గొన్నారు.

# క్రిష్ణగిరి పాదాల గుట్ట శ్రీ రాధాక్రిష్ణ ఆలయ క్షేత్రం

**- కర్త కర్మ క్రియ నరేష్ కుమార్ కు ఐదు వేల విరాళం**
**- రిటైర్డ్ టీచర్ నర్సింహారెడ్డి ని అభినందించిన సేవా ఫౌండేషన్**



**వార్త మిర్రర్ శంకర్ పల్లి మున్సిపల్, సెప్టంబర్-10**
సనాతన ఆలయాల అభివృద్ధికి అలుపెరుగని మహా యజ్ఞం చేస్తున్న నరేష్ కుమార్ దేశ సేవ, దైవ సేవకు ముగ్దుడైన రిటైర్డ్ టీచర్ నర్సింహారెడ్డి శుక్రవారం సాయంత్రం తన వంతు సహాయంగా రూపాయలు ఐదు వేలను శంకర్ పల్లి లోని నరేష్ కుమార్ కు చెందిన పాల షాపులో అంధచేయడం జరిగింది. ఈ సందర్భంగా టీచర్ దండు నర్సింహా రెడ్డి మాట్లాడుతూ నరేష్ కుమార్ చిన్నప్పటి నుండి సేవా ధృక్పథం కల వ్యక్తి అని, ఎన్కతల శనీశ్వరుని గుడికి, మాంధాపురం లోని గుడికి ప్రచారం చేస్తూ, చందిప్ప మరకత శివలింగ నామ కరణ, పునరుద్దరణ భక్తునిగా కోటి దీపోత్స రాష్ట్ర స్థాయ ఆవార్డును అందుకున్నారని కొనియాడారు. నరేష్ సేవలను చూసి ఇటీవల భాజాపా ఎండోన్మెంట్ సెల్ ధార్మిక సంస్థ కన్వీనర్ అన్నా వజ్జుల సూర్య ప్రాకాశ్ రావు, కో కన్వీనర్ నిరంజన్ దేశాయిలు నరేష్ కుమార్ కు రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్ గా పదవిని ఇవ్వడం సంస్థకే గర్వ కారణం అన్నారు. పదేండ్ల కృషితో చందిప్ప మరకత శివాలయాన్ని అభివృద్ధి చేసిన నరేష్ పుణ్యమా అని సుమారు 50 కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుందని, ఇది కారణ జన్మకే లభిస్తుందని అన్నారు. అనంతరం నరేష్ కుమార్ మాట్లాడుతూ సత్యమే జయతే అన్నట్లు ధర్మం కోసం పని చేస్తే ఇలాంటి అభివృద్ధికి ఎంతో మంది ముందుకు వస్తారని నేను చేస్తున్న సేవలకు నా కుటుంబం, నా మిత్రులు అండగా ఉన్నారని, ఈ కార్యక్రమంలో బుల్కాపూర్ కాళికామాత గుడి పూజారి రాంచందర్, పాల షాపు యజమాని పండరి నాథ్, స్వర్గీయ వెంకట్ రావు కుమారుడు బాబు, మురళీ క్రిష్ణ, మధు, నోముల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సాగర ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవానిక ఏపీ సగర కార్పొరేషన్ చైర్మన్ కు ఆహ్వానం

**హైదరాబాద్ మన వార్త మిర్రర్ ప్రతినిధి**హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఈనెల 16వ తేదీన తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సగర విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ సగర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ గారికి తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ ఆహ్వానం పలికింది. ఆంధ్ర ప్రదేశ్ పెనుకొండ లో చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ గారికి తెలంగాణ సగర సంగం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, రాష్ట్ర ఉపాధ్య క్షులు మోడల ఆంజనేయ ులు సగర, రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర, నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఇన్చార్జి బండపల్లి వెంకటయ్య సగర లు కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి రావలసిందిగా ఆహ్వానించారు



# రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు అల్లీపూర్ విద్యార్థినిలు ఎంపిక





**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 10**సెప్టెంబర్ 11,12 తేదీలలో కరీంనగర్ లోని ఆల్ఫోర్ జూనియర్ కళాశాలలో యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు జగిత్యాల జిల్లా రాయికల్ మ ండలం జిల్లా పరిషత్ అల్లిపూర్ ఉన్నత పాఠశాలలో 7 వ తరగతి చదువుతున్న ఎస్.వేదశ్రీ,సిచ్.ఆశ్రిత లు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ పి డి క్రిష్ణ ప్రసాద్ తెలిపారు. ఎంపికైన విద్యార్థినులను గ్రామ సర్పంచ్ ఎంబారీ గౌతమి వెంకటేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

# అల్లీపూర్ లో చాకలి ఐలమ్మ కు ఘన నివాళి




**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 10** జగిత్యాల అల్లీపూర్ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లు అర్పించడం జరిగింది. భూస్వామ్య దేశ్‌ముఖ్‌ల అణచివేతకు, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యశీలి, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి కేతనం చాకలి ఐలమ్మ గారి ఆమె పోరాట స్ఫూర్తి ఎప్పటికీ చిరస్మరణీయం. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు గొల్లపెల్లి రాజేశం,గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్, ఉప సర్పంచ్ వినయ్ కుమార్, ప్యాక్స్ ఛైర్మెన్ రాజలింగం, 14 వ వార్డ్ సభ్యురాలు సుతారి రోజా, కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా కార్యదర్శి మోఖీద్, మాజీ ఉపసర్పంచ్ సాగర్ రావు స్పందన, సెక్రటరీ శేఖర్, కారోబార్ రాజేందర్, రజక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి మున్సిపాలిటీలో రూ.1.55 కోట్లతో సీసీ రోడ్లకు శంకుస్థాపన

**అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**వార్త మిర్రర్ శంకర్ పల్లి సెప్టెంబర్ 10** శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం మంజూ రు చేసిన రూ.1 కోటి 55 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు చేవెళ్ల శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య శంకుస్థాపన చేశారు .మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. 2వ వార్డు: రూ.70 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన. 6వ వార్డు: రూ.66 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన. పాత పోలీస్ స్టేషన్ పక్కన: రూ.19 లక్షతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. శంకర్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా కల్పిస్తూ మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్ల నిర్మాణంతో ఆయా ప్రాంతాల ప్రజలకు రాకపోకల ఇబ్బందులు తొలగనున్నాయని పేర్కొన్నారు.

**చాకలి ఐలమ్మకు నివాళులు**

అనంతరం తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమం లో శంకరపల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ , డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గోపాలరెడ్డి ,మునిసిపల్ వైస్ చైర్మన్ శ్వేత పాండురంగారెడ్డి, మండల మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటరెడ్డి,చంద్రమౌళి , మార్కెట్ వైస్ చైర్మన్ చంద్రమోహన్, శంకర్ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యకులు బొల్లారం ప్రశాంత్ రెడ్డి,మోకీల సర్పంచ్ శేకర్,కౌన్సిలర్లు ఆనంద్,సంధ్య రాణి అశోక్,గిరిజ శేకర్,లలిత మోహన్ రెడ్డి, ఉషాకిరణ్ విజయ్,ప్రశాంత్,అఖిల యాదిరెడ్డి,గణేష్,ఫైముదా బేగం సమ్మి,అశోక్ కో ఆప్షన్ సభ్యులు బాలకృష్ణ రెడ్డి ,రజని శ్రీనివాస్,మహమూద్,మొయిన్ ,మాజీ సర్పంచ్ ప్రకాష్ గుప్తా,మాజీ వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు ప్రశాంత్,సర్తాజ్ నాయకులు పొడువు శ్రీనివాస్,గోపాల్,సత్యం, బాలకృష్ణ,రాంరెడ్డి,అనంత్ రెడ్డి రజక సంఘం నాయకులు పట్టణ కాంగ్రెస్ ,కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు

## శంకర్ పల్లి లో విషాదం: శ్రీ ఐరా హాస్పిటల్ లో వైద్యం వికటించి ఆటో డ్రైవర్ మృతి

**ఆసుపత్రి ముందు బంధువుల ఆందోళన.. పోలీసుల రంగ ప్రవేశం**




**వార్త మిర్రర్ శంకర్ పల్లి, సెప్టెంబర్ 10** శంకర్ పల్లి మండల కేంద్రంలోని శ్రీ ఐరా ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం వికటించి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది .పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కంది మడలం ఇంద్రకరణ్ గ్రామానికి చెందిన పెంటోళ్ల నరేష్ కుమార్ (40) వృత్తిరీత్యా ఆటో డ్రైవర్. ఇతనికి తండ్రి అనంతరాములు, తల్లి లక్ష్మీ ఉన్నారు. తండ్రి కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నట్లు తెలిసింది. నరేష్ కుమార్ కు భార్య శిరీష, కొడుకు మనీదీక్షిత్, కూతురు ప్రణీత ఉన్నారు.బుధవారం ఉదయం సుమారు 8:30 గంటలకు నరేష్ కుమార్ కు ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన శంకర్ పల్లి మండల కేంద్రంలోని శ్రీ ఐరా ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు.అయితే అక్కడ వైద్యుల, సిబ్బంది నిర్లక్ష్యం వల్లే వైద్యం వికటించి నరేష్ కుమార్ ప్రాణాలు కోల్పోయాడని బంధువులు ఆరోపిస్తున్నారు. సకాలంలో సరైన చికిత్స అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మృతుడి బంధువులు ఆసుపత్రి ముందు తీవ్ర ఆందోళనకు దిగారు. ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .విషయం తెలుసుకున్న శంకర్ పల్లి పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళన చేస్తున్న బంధువులకు నచ్చజెప్పి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు

## రాయికల్ 4వ అంగన్వాడీ లో పోషణ మాసం వేడుకలు



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 10**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణములోని 12వ వార్డులో నాలుగవ అంగన్వాడీ సెంటర్లో పోషణ మాసం వేడుకలు ఐ సి డి ఎస్ సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. 09.09.2026 నుండి 08.10.2026 రోజుల వరకు పోషణ మాసం వేడుకలో భాగంగా గర్భిణీలకు, బాలింతలు, పిల్లలకు కిశోర బాలికలకు తల్లుల కు పోషణ మాసం గురించి అవగాహన చేశారు. వాళ్లు తీసుకునే ఆహారంలో పోషక విలువలతో పాటు కిచెన్ గార్డెన్ గురించి, ఇంట్లో పండించే ఆకుకూరలు మునగ, తోటకూర, గోంగూర, పాలకూర, కరివేపాకు, వీటితోపాటు కూరగాయలు, పాలు, గుడ్లు, చిరుధాన్యాలు, పప్పు దినుసులు తీసుకోవాలని, గర్భిణి బాలింతలకు రక్తహీనత గురించి అవగాహన, పల్లి పట్టీలు, బీట్రూట్, క్యారెట్ మొదలైనవి తీసుకోవాలని చెప్పారు. పరిశుభ్రత హ్యాండ్ వాష్ గురించి గర్భిణీలకు హాస్పటల్ గురించి, బాలింతలకు తల్లులకు బిడ్డ పుట్టిన వెంటనే ముర్రిపాలు పట్టించాలని, పిల్లలకు సరైన సమయంలో అన్ని టీకాలు ఇప్పించాలనీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరిత, అంగన్వాడి టీచర్లు రాధిక, వనిత, రజిత, పద్మ, ఉమాదేవి, రమాదేవి, ఆశాలు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ స్వర్ణకార సంఘం నూతన అధ్యక్షుడిగా కాసుల వెంకటాచారి

### ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి శ్రీనివాసచారి ఎన్నిక

**దేవరకొండ సెప్టెంబర్ 10 వార్త మిర్రర్:::::::**



దేవరకొండ స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు గురువారం పట్టణం లో ప్రశాంతమైన, స్నేహపూర్వక వాతావరణంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా కాసుల వెంకటాచారి, ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి శ్రీనివా స చారి ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా ఎన్నికైన కాసుల వెంకటాచారి మాట్లాడుతూ తనపై నమ్మకంతో అత్యధిక ఓట్లు వేసి గెలిపించిన ప్రతి స్వర్ణకారునికి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో సుమారు పదేళ్లపాటు కార్యదర్శిగా పనిచేస్తూ సంఘ సభ్యుల కు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశానని తెలిపారు. తనకు అప్పగించిన అధ్యక్ష బాధ్యతలను సమర్థవ ంతంగా నిర్వర్తిస్తూ ప్రతి స్వర్ణకారుని సహకారం, మద్దతుతో సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్ొ్కన్నారు.ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బొడ్డుపల్లి శ్రీనివా సచారి మాట్లాడుతూ తన గెలుపును వ్యక్తిగత విజయంగా కాకుండా సంఘ సభ ్యల విజయంగా భావిస్తున్నానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన చేపూరి జగన్‌చారి, సిరి గెద్దె విఠలాచారి, కూరెళ్ల కృష్ణమాచారితో పాటు సంఘ పెద్దలు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో అందరినీ కలుపుకొని సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.నూతన కార్యవర్గానికి ఘన సన్మానంనూతన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కాసుల వెంకటాచారి, బొడ్డుపల్లి శ్రీనివాసచారికి చేపూరి జగన్‌చారి, సిరిగెద్దె విఠలాచారి, కూరెళ్ల కృష్ణమాచారి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించుకున్నందుకు సంఘ సభ్యులను అభినందించారు కార్యక్రమంలో స్వర్ణకార సంఘం సభ్యులు, సంఘ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడలో ... అక్రమ నిర్మాణం

## - 30 ఏళ్ల పాత భవనంపై రెండు అంతస్తుల అక్రమ నిర్మాణం

- కుషాయిగూడలో 30 ఏళ్ల పాత భవనంపై రెండు అంతస్తుల అక్రమ నిర్మాణం
- పొంతన లేని సమాధానాలు ఇస్తున్న టౌన్ ప్లానింగ్
- ఒకరేమో నోటీసులు ఇచ్చాం.. మరొకరేమో అనుమతులు ఉన్నాయి.
- ప్రమాదాలు జరుగుతున్న పట్టని అధికారులు వాళ్లకు కావాల్సిన మామూలు అందితే చాలు
- ఒక్కో అక్రమ నిర్మాణం వద్ద లక్షల్లో వసూళ్లు








**కాప్రా, వార్త మిర్రర్, సెప్టెంబర్ 10 :** కాప్రా సర్కిల్లో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని స్థానికుల విమర్శిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం, ధన దాహంతో అక్రమ నిర్మాణాలు వ్యవహారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుందని ప్లానింగ్ కాప్రా కాస్త కాంక్రీట్ జంగల్ గా సంబంధిత అధికారులు మారుస్తున్నారని వారు విమర్శిస్తున్నారు. ఇటీవల అంజయ్య నగర్ లో జరిగిన సంఘటన తో హైడ్రా కఠిన చర్యలకు నడుం బిగిస్తే, కాప్రా సర్కిల్ లో మాత్రం టౌన్ ప్లానింగ్ అధికారులు అవేమీ మాకు కాదులే అన్నట్టుగా వ్యవహరిస్తున్నా రని వారు అంట న్నారు. ఒక అంజయ్య నగర్ ఘటనతో వందలాది అక్రమ నిర్మాణాలను గుర్తించి హైడ్రా చర్యల కు పూనుకుంటుంటే కాప్రా సర్కిల్లో మాత్రం అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నారని, ప్రమాదాలు జరిగితే గాని స్పందించారని వారు ప్రశ్నిస్తున్నారు. కుషాయిగూడ డివిజన్ పరిధిలోని నాగార్జున నగర్ కాలనీ రోడ్ నెంబర్ 3 లో 30 ఏళ్ల పాత భవనంపై రెండు అంతస్తులు నిర్మిస్తుంటే ఫిర్యాదులు చేసిన అధికారులు పొంతన లేని సమాధానం ఇస్తున్నారని అధికారుల తీరును తప్పుపడుతున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలోని సిబ్బంది ఒకరేమో ఇప్పటికే రెండు నోటీసులు ఇచ్చాం అంటున్నారు. అధికారులు మాత్రం అనుమతులు ఉన్నాయ్ అంటున్నారు. అనుమతి పత్రాలు చూపించమంటే తెల్ల మొహం వేస్తున్నారు. బిజీగా ఉన్నా మళ్ళీ కలుద్దాం అంటూ దాటవేసే సమాధా నాలు ఇస్తున్నారు. టిపిఎస్ తుల్జా సింగ్ స్వయంగా తానే రెండు మార్లు విజిట్ చేశానని, అనుమతులు ఉనా యని బుకాయించడం విడ్డూరంగా ఉందంటున్నారు. నాగార్జు న నగర్ కాలనీలో ప్రస్తుతం జరుగుతున్న ని ర్మాణం అక్రమమని ఫిబ్రవరిలో పను లు నిలిపివేసిన టౌన్ ప్లానింగ్ అది కారులు ఇప్పుడు అనుమతులు ఉన్నా యని చెప్పడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని వారు అంటున్నారు.ఒక్కో అ క్రమ నిర్మాణం వద్ద లక్షల్లో ము డుపులు తీసుకుని తలా తోక లేని సమా ధానాలతో అధికారులు కాల యాపన చేస్తున్నారని వారు విమ ర్శిస్తున్నారు. కోర్టు ఆదేశాల మేరకు సీజ్ చేసిన భవనాలు, కూల్చి వేతలు చేపట్టిన భవనా లు నిర్మాణాలను పూర్తి చేసు కుంట న్న అంటే కాప్రా సర్కిల్లో అవినీతి బాగోతం ఏ స్థాయిలో కొన సాగు తుందో ఇట్టే అర్థం చేసుకో వచ్చు ని వారు వివరిస్తున్నారు. కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగ ంలో జరుగుతున్న అవినీతి అక్రవాలపై ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, ఎం ఎం సి చీఫ్ సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఉప్పల్ జోనల్ కమి షనర్ రాధిక గుప్తా, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవీంద్ర సాగర్ వెంటనే స్పందించి ప్రమాదాలు జర గకము ందే అక్రమ నిర్మాణాలను అ డ్డుకొని, అందుకు బాధ్యులైన సిబ్బం దిపై తగిన చర్యలు తీసుకోవాలని చేస్తున్నారు.

# పనిని ప్రేమిస్తే.. పదోన్నతి వెతుక్కుంటూ వస్తుంది

## క్రాంతికుమార్‌కు ఘన సన్మానం



**దేవరకొండ సెప్టెంబర్ 10 వార్త మిర్రర్::** పనిని ప్రేమిస్తూ సంస్థ అభివృద్ధిని పరమావధిగా చేసుకుని పనిచేసే ఉద్యోగులకు పదోన్నతులు తప్పక వస్తాయని పలువురు వక్తలు కొనియాడారు. దేవరకొండ ఎల్ఐసీ బ్రాంచ్‌లో హయ్యర్ గ్రేడ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ ఉడిపి డివిజన్‌కు పదోన్నతిపై వెళ్తున్న క్రాంతికుమార్‌ను బ్రాంచ్ కార్యాలయంలో సిబ్బంది, ఏజెంట్లు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కష్టపడి, అంకితభావంతో పనిచేస్తే ఫలితం దానంతటదే వస్తుందని, అందుకు క్రాంతికుమార్ పనితీరే నిదర్శనమని అన్నారు. కార్యాలయ సిబ్బందితో పాటు ఏజెంట్లకు సహాయ సహకారాలు అందిస్తూ ఎల్ఐసీ వ్యాపార అభివృద్ధికి ఆయన చేసిన కృషిని అభినందించారు.క్రాంతికుమార్ మాట్లాడుతూ దేశంలో ప్రముఖ బీమా సంస్థగా సేవలందిస్తున్న భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ)లో పనిచేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. పాలసీదారులకు మెరుగైన సేవలు అందించడమే ఉద్యోగులు, ఏజెంట్ల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. పాలసీదారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సేవల్లో ముందుండాలని సూచించారు.అంకితభావంతో చేసిన పని.. పదోన్నతికి బాట వేస్తుంది అని సంస్థ అభివృద్ధికి కృషి చేసే ఉద్యోగి.. ఎప్పటికీ గుర్తుండిపోతాడు అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ శివ కృష్ణ, ఏ ఓ అలివేలు,ఎల్ ఐ సి ఏజెంట్ జెడ్ ఎమ్ క్లబ్ మెంబర్ ఇమ్మడి భద్రయ్య, కొణిదల దశరథ, ఏజెంట్లు వై. వెంకట్ రెడ్డి, మంచికంటి జగన్ మోహన్, గుత్తా తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తండాల్లో తాగునీటి కోసం తండ్లాట!

**చుక్క నీటి కోసం కిలోమీటర్ల ప్రయాణం..**
**బిందెలతో గంటల నిరీక్షణ**
**వేల కోట్ల ప్రాజెక్టులు.. తండాలకు మాత్రం తాగునీటి కష్టాలు!**
**పెళ్లిపాకల రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయాలని ప్రజల డిమాండ్**



**నేరేడుగొమ్ము, సెప్టెంబర్ 10 వార్తమిర్రర్:**నల్గొండ జిల్లా నేరేడుగొమ్ము మండలంలోని పందిరిగుండు తండా, పైమూల తండా, కిందిమూల తండా, ఇంద్రావత్ తండాల్లో తాగునీటి కష్టాలు తీవ్రరూపం దాల్చాయి. చెరువులు ఎండిపోవడం, బావులు అడుగంటడంతో చుక్క నీటి కోసం మహిళలు కిలోమీటర్ల దూరం వెళ్లి బిందెలతో గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఒకవైపు వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టులు నిర్మిస్తున్నామని పాలకులు చెబుతున్నా.. మరోవైపు తండాల ప్రజలు మాత్రం తాగునీటి కోసం అష్టకష్టాలు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటి కోసం గుట్టలు, గట్లు దాటుతూ ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వస్తోందని వాపోతున్నారు.

**పెళ్లిపాకల నీళ్లే దిక్కు!**

తండాలకు సమీపంలోనే ఉన్న పెళ్లిపాకల రిజర్వాయర్ 1వ నంబర్ కాలువకు నీటిని విడుదల చేసి, తండాల్లోని బావులు, చెరువులను నింపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కొద్దిపాటి నీటిని కాలువ ద్వారా విడుదల చేసినా తమ తాగునీటి కష్టాలకు కొంతమేర ఉపశమనం లభిస్తుందని చెబుతున్నారు.

సుమారు 3 వేల మంది జనాభా ఎదుర్కొంటున్న ఈ సమస్యపై అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించాలని గ్రామ సర్పంచ్ శ్రీను నాయక్ కోరారు. స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక చొరవ తీసుకుని తండాల దాహార్తిని తీర్చాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**ప్రాజెక్టులు ఉన్నా.. తండాలకు నీళ్లు లేవు!**

కాలువలు ఉన్నా.. చుక్క నీరు చేరడం లేదు!బిందెలతో మహిళల తండ్లాటకు ఎప్పుడు తెర?తాత్కాలిక చర్యలతో సమస్యను నెట్టివేయకుండా.. తండాలకు శాశ్వత తాగునీటి వసతి కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ప్రజలు కోరుతున్నారు.